# Government Degree College, Siddipet (Autonomous)

Accredited with 'A' grade by NAAC; Affiliated to Osmania University

## AWARENESS ON SHE TEAMS




## మహిళా భద్రతపై అవగాహన సదస్సు

సిద్దిపేట, మార్చి 11, మనం న్యూస్ ప్రతినిధి:-ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీ ఆధ్వర్యంలో సిద్దిపేట డిగ్రీ కళాశాల విద్యార్థినీ,విద్యార్థులకు మహిళా భద్రత, షీ టీమ్స్‌పై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిద్దిపేట పోలీస్ కమిషనర్ జోయల్ డేవిస్ హాజరై జ్యోతి ప్రజల్వన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

2 లో

మనం Thu, 12 March 2020
epaper.manamnews.com/c/49865434

## మహిళల రక్షణకు ప్రత్యేక చర్యలు

- ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి
- సిద్దిపేట పోలీస్ కమిషనర్ జోయల్ డేవిస్

సిద్దిపేట ఎడ్యుకేషన్, మార్చి 11: మహిళల భద్రత కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు సిద్దిపేట పోలీస్ కమిషనర్ జోయల్ డేవిస్ అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీ ఆధ్వర్యంలో సిద్దిపేట డిగ్రీ కాలేజ్ విద్యార్థిని, విద్యార్థులకు మహిళా భద్రత, షీ టీమ్స్ గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. 2020 సంవత్సరాన్ని ఉమెన్ సేఫ్టీ, రోడ్ సేఫ్టీ సంవత్సరంగా ప్రకటించామన్నారు. మహిళలకు కళాశాలల్లో, విద్యాసంస్థల్లో ఉమెన్ సేఫ్టీ, వాహనదారులకు రోడ్ సేఫ్టీ అవగాహన సదస్సులను నిర్వహించామన్నారు. ప్రభుత్వ డిగ్రీ కాలేజీకి ఒక చరిత్ర ఉందన్నారు. ఎంతో మంది మేధావులను ఎంతో మంది రాజకీయ గురువులను ఈ రాష్ట్రానికి అందించిన చరిత్ర సిద్దిపేట డిగ్రీ కాలేజీకి ఉందని తెలిపారు. ఈ కాలేజీకి రాగానే మన సీఎం కేసీఆర్ గుర్తుకు వస్తారని కాలేజీలో చదివి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రంలో మహిళల రక్షణకు ఎన్నో కార్యక్రమాలు చేపట్టారన్నారు. దేశంలో



మాట్లాడుతున్న సీపీ జోయల్ డేవిస్

ఎక్కడా లేని విధంగా, రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో షీ టీమ్స్ ఏర్పాటు చేసి దేశ స్థాయిలో పేరు తెచ్చారన్నారు. సెల్ ఫోన్‌లో సోషల్ మీడియాను మంచికి వాడుకోవాలన్నారు. సోషల్ మీడియాలో ఏదైనా పోస్ట్ చేస్తే ఫొటోలు పంపించిన 10 సంవత్సరాల వరకు కూడా ఉంటాయన్నారు. ఏదైనా సమాచారం పంపించేటప్పుడు జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. ఫొటోలు, పర్సనల్ డీటెయిల్స్ ఎట్టి పరిస్థితుల్లో ఇతరులకు షేర్ చేయొద్దని తెలిపారు. కష్టపడి చదవాల్సిన వయస్సులో చెడు అలవాట్లకు బానిసలు కావద్దని సూచించారు. రోడ్డుపై వెళ్లేటప్పుడు కళాశాలల వద్ద బస్టాండ్లలో, షాపింగ్ మాల్ వద్ద, పార్కుల్లో ఎవరైనా వేధించిన, అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100 లేదా సిద్దిపేట వాట్సాప్ నెంబర్ 7901100100, షీ టీం వాట్సాప్ నంబర్ 7901640473, ఫోన్ చేసిన, ఫిర్యాదు చేసిన ఆ ప్రదేశానికి ఐదు నుంచి పది నిమిషాల్లో చేరుకుంటామన్నారు. వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. అనంతరం మహిళలపై లైంగిక వేధింపుల నిరోధం, నిషేధం, పరిహారం చట్టం-2013 పోస్టర్‌ను ఆవిష్కరించారు.

### ఇష్టం వచ్చినట్లు ఫొటోలు షేర్ చేయొద్దు

సైబర్ క్రైం రిసోర్స్ కో-ఆర్డినేటర్ శ్రీధర్ మాట్లాడుతూ ఫేస్‌బుక్, వాట్సాప్, ఫోన్‌ను ఎవరైనా యాక్ చేయొచ్చని, జాగ్రత్తగా ఉండాలన్నారు. స్నేహితులకు, దగ్గరి వారికి ఇష్టం వచ్చిన తీరుగా ఫొటోలను పంపించొద్దన్నారు. ఫొటోషాప్‌లో ఫొటో మార్ఫింగ్ చేసే విధానాన్ని, ఫేస్‌బుక్, ట్విట్టర్, వాట్సాప్, సెల్‌ఫోన్ అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ సీహెచ్ ప్రసాద్, కో-ఆర్డినేటర్ శైలజ, అసిస్టెంట్ కోఆర్డినేటర్ సునీత, జిల్లా సఖి కో-ఆర్డినేటర్ స్వరూపారాణి, వైస్ ప్రిన్సిపల్ అయోధ్యరెడ్డి, సిద్దిపేట ఏసీపీ రామేశ్వర్, సిద్దిపేట వన్‌టౌన్ సీఐ సైదులు, ఎస్ఐ మహిపాల్‌రెడ్డి, ఐటీ కోర్ సిబ్బంది శ్రీధర్, రమేశ్, సిద్దిపేట షీ టీమ్ సిబ్బంది, డిగ్రీ కాలేజ్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Thu, 12 March 2020
https://epaper.andhrajyothy.com/c/49864052

# Government Degree College, Siddipet (Autonomous)

Accredited with 'A' grade by NAAC; Affiliated to Osmania University

## PROGRAM ON WOMEN & ROAD SAFETY

# ఉమెన్, రోడ్డు సేఫ్టీ సంవత్సరంగా 2020



- సీపీ జోయల్‌డేవిస్

**నవతెలంగాణ- సిద్దిపేటఅర్బన్**

2020 సంవత్సరాన్ని ఉమెన్ సేఫ్టీ, రోడ్డు సేఫ్టీ సంవత్సరంగా ప్రకటిస్తున్నామని సిద్దిపేట పోలీస్ కమిషనర్ జోయల్‌డేవిస్ తెలిపారు. ఇంటర్నల్ కంప్లయింట్స్ కమిటీ ఆధ్వర్యంలో సిద్దిపేట డిగ్రీ కాలేజీ విద్యార్థులకు బుధవారం మహిళల భద్రత, షీటీమ్స్ పనితీరుపై అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థినులకు ఉమెన్ సేఫ్టీ, వాహనదారులకు రోడ్ సేఫ్టీ అవగాహనా సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కష్టపడి చదవాల్సిన వయస్సులో యువత చెడు అలవాట్లకు బానిసలు కావద్దని సూచించారు. అమ్మాయిలను, మహిళలను వేధించటం మన సంస్కృతి కాదని అన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరినీ కుటుంబ సభ్యులుగా భావిస్తూ ఒకరినొకరు గౌరవించుకోవటం, సహకరించుకోవటం వల్ల ఆనందపూరిత వాతావరణం ఏర్పడుతుందని వివరించారు. మహిళలను ఇబ్బందులకు

మిగతా 2లో

నవతెలంగాణ
Thu, 12 March 2020
epaper.navatelangana.com/c/49864884

# విద్యార్థులు గమ్యాన్ని చేరుకోవాలి

- డిగ్రీ కళాశాల మేధావులను అందించింది
- ఉమెన్, రోడ్ సెఫ్టీ లక్ష్యం
- చట్టాల అవగాహన సదస్సులో

**పోలీస్ కమిషనర్ జోయల్ డెవిస్**

సిద్దిపేట టౌన్: సిద్దిపేట డిగ్రీ కళాశాల ఎంతో చరిత్ర కలిగిందని మేధావులు, రాజకీయ వేత్తలు, గురువులను రాష్ట్రానికి అందించిందని పోలీస్ కమిషనర్ జోయల్ డెవిస్ అన్నారు. కళాశాలలో విద్యార్థులకు, మహిళా భద్రత, షీ టీమ్స్‌పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కళాశాలకు రాగానే సీఎం కేసీఆరే గుర్తుకు వస్తారని, ఈ కళాశాలలో చదివి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారన్నారు. మహిళల రక్షణ కోసం ఆయన ఎన్నో కార్యక్రమాలను చేపట్టారని, దేశంలో ఎక్కడా లేని విధంగా అన్ని జిల్లాల్లో షీ టీమ్స్‌ను ఏర్పాటు చేసి ఖ్యాతిని గడించారని చెప్పారు. విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉండి తల్లిదండ్రులకు సేవ చేయాలన్నారు. జీవితంలో ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని అందుకనుగుణంగా కష్టపడి గమ్యాన్ని చేరుకోవాలని సూచించారు. సోషల్ మీడియా నుంచి మంచిని స్వీకరించాలని, చెడుకు దూరంగా ఉండాలని చెప్పారు. సోషల్ మీడియాలో



మాట్లాడుతున్న సీపీ జోయల్ డెవిస్

పోస్ట్ చేసే ఫొటోలు, సమాచారం పంపేటప్పుడు జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. పర్సనల్ వివరాలు ఎట్టి పరిస్థితుల్లో షేర్ చేయవద్దని, ప్రేమ, పెండ్లి అంటూ విలువైన జీవితాన్ని పాడుచేసుకోవద్దని సూచించారు. స్త్రీలను గౌరవించినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని, పేద మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన మనమందరం మంచిగా చదువుకుని భవిష్యత్‌ను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని పేర్కొన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరిని కుటుంబ సభ్యులుగా భావిస్తూ గౌరవించుకోవాలన్నారు. మహిళలను వేధించినా, ఇబ్బందులకు గురి చేసినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈవ్‌టీజింగ్, అవహేళన, ఉద్దేశపూర్వకంగా వెంబడించినా వెంటనే డయల్ యువర్ 100, వాట్సప్ నెంబర్ 790 1100 100 కు సమాచారం ఇవ్వాలన్నారు. 2020 సంవత్సరాన్ని ఉమెన్, రోడ్ సేఫ్టీ సంవత్సరంగా ప్రకటించామని తెలిపారు. అందులో భాగంగానే కళాశాలల్లో, విద్యాసంస్థల్లో వాహనదారులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని చెప్పారు. జీవితంలో ఉన్నతంగా నిలిచిన వారి బయోగ్రఫీ చెప్పి విద్యార్థుల్లో స్ఫూర్తి నింపారు. ఫేస్‌బుక్, వాట్సాప్ ఎవరైనా హాక్ చేయవచ్చని జాగ్రత్తగా ఉండాలని సైబర్ క్రైమ్ రిసోర్స్ కోఆర్డినేటర్ శ్రీధర్ అన్నారు. రాష్ట్రంలో 30 లక్షల మంది మహిళలు ఇంటర్నెట్ వాడుతున్నారని, తెలిసీ తెలియని వయసులో సోషల్ మీడియా, ఫేస్‌బుక్, వాట్సాప్‌లతో నాశనం చేసుకోవద్దని తెలిపారు. విద్యార్థులందరూ సోదర భావంతో మెలుగాలని కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద్ అన్నారు. మహిళలకు స్వేచ్ఛ స్వాతంత్ర్యం, గౌరవం ఇచ్చినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని ఇంటర్నల్ అంతర్గత ఫిర్యాదుల కమిటీ కోఆర్డినేటర్ శైలజ చెప్పారు. అంతకుముందు 2013 యాక్ట్ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఐటీ కోర్ సిబ్బంది శ్రీధర్, అధ్యాపకులు సునీత, అయోధ్యరెడ్డి, సిద్దిపేట ఏసీపీ రామేశ్వర్, సీఐసైదులు, మహిపాల్‌రెడ్డి, స్వరూపరాణి పాల్గొన్నారు.

12-Mar-20 Pg 16